RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 153 | ఆదివారం, 22 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

### పంచాయతీ ఎన్నికల నిబంధనలు

## యధాతథం!

- ఇద్దరు పిల్లలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగింపు
- ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తిరస్కరించిన రాష్ట్ర మంత్రి మండలి
- తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్

ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది.
పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. - మిగతా3లో







### మధ్యతరగతికి మళ్లీ జీఎస్టీ బాదుడు

- ఈ వస్తువులపై ట్యాక్స్ పెంపు!
- పలు వస్తువులపై జీఎస్టీ పెరగనుంది.
- మధ్య తరగతి ప్రజలకు మరింత భారం కానుంది
- ఈ జీఎస్టీ పెంపుతో వివిధ రకాల వస్తువులకు ధరలు

## చంద్రబాబు రేవంత్ రెడ్డి గురు శిష్యులు

- కేఏ పాల్ అంటే ఫైర్ కాదు వైల్డ్ ఫైర్
- కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరండి



నల్గొండ, తెలంగాణ సేన న్యూస్ :నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు.కేఏ పాల్ అంటే ఫైర్ కాదు వైల్డ్ ఫైర్...తగ్గేదే లే.. అని కే ఏ పాల్ వ్యాఖ్యనించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరండి,కోమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అని తెలిపారు.ఒక బ్రదర్ సీఎం క్యాండిడేట్ అయితే తమ్ముడు హెూమ్ మినిస్టర్ క్యాండిడేట్ కలిగిన వాళ్లు.. ఇంత బలం ఉన్నా గాని నల్లగొండ జిల్లాకు వీరు చేసిందేమీ లేదని,అభివృద్ధి మాత్రం జీరో అని విమర్శించారు రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత జిల్లాలో రోడ్లు అద్వానంగా ఉన్నాయి. దేవరకొండ నుంచి నల్లగొండ రోడ్డు మార్గం ప్రయాణం చేస్తే చాలు వీరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలిసిందన్నారు. ఇతర పార్టీలు శంకుస్థాపన చేసిన వాటిని ప్రారంభం చేసి మేమే చేశామని కాంగ్రెస్ పార్టీ గప్పాలు కోస్తున్నారు. నల్లగొండ దత్తత తీసుకుంటా అన్న కేసీఆర్ కనుమరుగైపోయాడు. రేవంత్ రెడ్డి అధికారం వచ్చాక ఇంకా లక్ష కోట్లు తెలంగాణ ప్రభుత్వం అప్పు చేసింది. ఆర్ఆర్ టాక్స్ రేవంత్ రెడ్డి టాక్స్ కట్టించుకుంటున్నారు. ఆర్ఆర్ టాక్స్ కట్టని వారి బిల్డింగులు హైడ్రా పేరుతో 432 బిల్డింగులు కూల్చారు. పర్మిషన్లు ఇచ్చిన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను, ఇంజనీర్లను, ఎందుకు అరెస్టు చేయడం లేదని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు మాటల్లోనే గాని చేతల్లో లేదు. ఐదు శాతం ఉన్న రొటీన్ 12సార్లు ముఖ్య మంత్రి పదవులు అనుభవించారు. 60 శాతం ఉన్న బీసీలు ఆంధ్ర తెలంగాణలో ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదు. కాంగ్రెస్ టీఆర్ఎస్ రెండు ఒకటే బీసీలపై ప్రేమ ఉంటే బిసి ముఖ్యమంత్రిని ప్రకటించారు. మీరందరూ రాజీనామా చేసి ప్రజాశాంతి పార్టీలో చేరితే కచ్చితంగా గెలుస్తారని మీకు కూడా తెలుసు. 100% అభివృద్ధి నేను చేస్తానని, అప్పులు కూడా మీకు తెలుసు. కాంగ్రెస్ టిఆర్ఎస్ వీరిద్దరి వల్ల అభివృద్ధి కాదని ప్రజలకు తెలిసిపోయింది. బిజెపి పార్టీ నామమాత్రం గానే ఉంది అని, అందుకే ఈ పార్టీలకు గుడ్ బై చెప్పి బీసీ మద్దతు పార్టీగా ప్రజాశాంతి పార్టీలో చేరండి అని పిలుపునిచ్చారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలో గెలిచేవారు మా పార్టీలోకి రండి ఊర్లను అభివృద్ధి చేస్తాను. తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తాను. ఈసారి తెలంగాణలో బీసీ పాలన రావాలి అని కోరుకుంటున్నాను.ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు 2000/3000రూ ఇచ్చి ఓటర్లను గొర్రెలుగా తయారు చేస్తున్నారు.సర్పంచ్ ఎన్నికల్లో మా పార్టీలో చేరండి సర్పంచులుగా గెలవండి వంద రోజుల్లోనే అభివృద్ధి ఏంటో చూపిస్తాను.మోహన్ బాబు తో మాట్లాడించి మీడియాకు క్షమాపణలు చెప్పించాను. చంద్రబాబు రేవంత్ రెడ్డి గురు శిష్యులు అని ఎవరి పాలన బాగుందంటే ఎవరు మర్డర్ బాగా చేశారు అని అడిగినట్లుంది అన్నారు.

## 24న దేశవ్యాప్త కాంగ్రెస్ నిరసన

- అమిత్‌షా వ్యాఖ్యలపై కొనసాగిస్తున్న నిరసనలను మరింత తీవ్రతరం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది
- అమిత్‌షా వ్యాఖ్యలపై పార్టీ ఎంపీలు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు డిసెంబర్ 22, 23 తేదీల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు
- దేశంలోని అన్ని జిల్లాల్లోనూ 'బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్' నిర్వహించాలని కోరుతూ పార్టీ నేతలందరికీ ఒక సర్క్యులర్ జారీ



## మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం

- కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి ఎల్జీ అనుమతి..!
- మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం.
- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.



# రాష్ట్రంలో నో బెనిఫిట్ షో!

### పోలీసులు వద్దన్నా హీరో వచ్చారు : సీఎం రేవంత్ రెడ్డి





### పుష్ప-2 సినిమాతో ఆఖరు...

అవన్నీ ఆపేస్తున్నాం: మంత్రి కోమటిరెడ్డి

కిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి

చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ కు పరామర్శ

అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి

ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని వెల్లడి

- 'ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటానికి మేం ఒప్పుకోం
- మేం అధికారంలో ఉన్నంతకాలం అలాంటి ఆటలు సాగవు'
- సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో చర్చ
- స్వయంగా ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఘటనపై పోలీసుల విచారణ జరుగుతోందన్న సీఎం రేవంత్

*"నేరుగా థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లిపోతే ఈ ఘటన జరిగేదే లేదో నాకు తెలీదు. ఎక్స్‌రోడ్డు చౌరస్తా ముందే నుంచి రూఫ్‌టాఫ్ ద్వారా రోడ్ షో చేస్తూ థియేటర్‌కు వచ్చారు. ఆ సమయంలో చుట్టూ ఉన్న ఏడెనిమిది థియేటర్లలో ఉన్న అభిమానులు ఇక్కడికే వచ్చారు. హీరో కారు లోపలకు పంపించేందుకు గేటు తెరిచారు. హీరోను కలిసేందుకు వేలాదిగా ఒకేసారి థియేటర్‌వైపు వచ్చారు. ఆ సమయంలో జరిగిన ఘటనలో రేవతి చనిపోయారు. హీరోను చూడాలి.. కలవాలని అభిమానులు రావడంతో.. హీరో సిబ్బంది నెట్టివేయడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి చనిపోయింది.. కుమారుడు చికిత్స పొందుతున్నాడు. ఘటన జరిగిన వెంటనే తల్లి, కుమారుడిని రక్షించేందుకు పోలీసులు యత్నించారు.*

తెలంగాణ సేన

# సంపాదకీయం

## కార్మికుల సొత్తు కూడా కబ్జాల పాలు

ఆజంజాహీలో మరోమారు అగ్గి అంటుకుంది. కారణం, చారిత్రాత్మక ఆజంజాహి మిల్ కార్మికులు పైసా పైసా పోగేసి 1400 గజాల స్థలంలో ( రహదారి వెంట) కట్టుకున్న కార్మిక భవనం నేలమట్టమవ్వడమే. కబ్జాదారుల కబంధ హస్తాలలో చిక్కి 75 ఏళ్ల నిషాన్ ఈ నెల 15 న కనుమరుగయ్యింది. కోట్లాది రూపాయల విలువ చేసే కార్మిక భవనాన్ని కూల్చి, ఆ స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల అండతో శంకుస్థాపన చేసిన 24 గంటల్లో మట్టిలో కలిసిపోయింది. రాజకీయ పార్టీల నుండి ప్రజా సంఘాల నుండి వినతులు,నిరసనలు వెల్లువెత్తడంతో తాత్కాలికంగా కొత్త నిర్మాణం వాయిదా పడింది. కార్మికుల సమస్యలు చర్చించడానికి, పరిష్కారానికి వేదికగా ఉంటున్న, కూల్చిన కార్మిక సంఘ భవనం తిరిగి నిర్మాణం జరిగేనా? కార్మిక సంఘ భవనం తిరిగి ఎవరు నిర్మిస్తారు? కూల్చినవారా? సహకరించిన వారా? ప్రభుత్వమా? ఎవరు బాధ్యత తీసుకుంటున్నారన్నది అంతుచిక్కని ప్రశ్న. వరంగల్ నగర అభివృద్ధిలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆజం జాహి మిల్క్ కార్మికులది కీలక పాత్ర. ఈ పరిశ్రమ తెలంగాణకు తల మానికం. నాణ్యమైన బట్టల మిల్లుగా దేశంలోనే గుర్తింపు పొంది, ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు చేసి లాభాలు గడించినది. తెలంగాణలో రెండవ అతిపెద్ద నగరంగా వరంగల్ అవతరించడానికి కారణమైంది. పారిశ్రామిక రంగానికి పునాదులు వేసింది కూడా ఈ పరిశ్రమే. ఆజం జాహి మిల్లు మూతపడి, అన్యాక్రాంతమై30 ఏళ్ళు. ఈ పరిశ్రమను పునరుద్ధరించాలని కార్మికులు ప్రజా సంఘాలు చేసిన ఉద్యమ మంటల్లో రాజకీయ పార్టీల నేతలు సెగ కాసుకున్నారు. కానీ, కార్యక్రమంలో కార్మికుల జీవితాలు అత్యంత దుర్భరంగా మారాయి. సంఘీభావం ప్రకటించిన రాజకీయ నాయకుల జీవితాలను మాత్రం మరింత ముందుకు, పైపైకి తీసుకెళ్లాయి.

లఆజం జాహి మిల్స్ – వస్త్ర పరిశ్రమను ఏడవ నిజం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ మొదటి కుమారుడు ప్రిన్స్ ఆజం జాహి పేరుతో 1934 లో 2000 ఎకరాల స్థలంలో ఏర్పాటుచేసిన దేశంలోనే అతిపెద్ద వస్త్ర పరిశ్రమ. ఆనాడే పదివేల మందికి పైగా ఉపాధి పొందారు. ఈ పరిశ్రమ సైరన్ వరంగల్ చుట్టుపక్క గ్రామాలకు వేకప్ కాల్ గా ఉండేది. కాలగమనంలో 1974 లో దీనిని బెంగళూరుకు చెందిన నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్ (%చీ.ు. జ%).స్వాదీనం చేసుకుంది. 1980 వరకు ఆరు దశాబ్దాల పాటు పరిశ్రమ పనిచేసింది. అనారోగ్యంతో, అస్తవ్యస్తంగా మారిన పరిశ్రమను 1990 నాటికి మూసి వేశారు.అదే సంవత్సరం చివరలో భూమిని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి (%ఖఖణూ%) కు అప్పగించారు. "కుడా" ఈ భూమిని నెమ్మదిగా ప్లాట్లు చేసి మరీ విక్రయించడం ప్రారంభించింది . తర్వాత ప్రజల డిమాండ్, ఒత్తిడి పెరగడంతో 200 ఎకరాలలో అపెరల్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఇప్పుడు కేవలం 30 ఎకరాల భూమి మాత్రమే %చీుజ% కి ఉన్నట్లు తెలుస్తోంది.

ఇతర ప్రాంతాల ప్రజలు విద్యుత్ కాంతులు చూడకముందే, ఆజం జాహి మిల్ కారణంగా వరంగల్ పట్టణంలోని ఇళ్లు, వీధులు ప్రకాశవంతం కాబడ్డాయి. గొప్పగతాన్ని, చరిత్రను కలిగిన ఆజంజాహి మిల్ అదృశ్యమైంది. నాటి కార్మికులు నేడు ఆటో రిక్షా కార్మికులుగా మారి ఉపాధి పోసుకుంటున్నారు. కబ్జాదారుల నుండి తమ కార్యాలయాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న ఉద్యమ సెగ ఇంకా ఆరకముందే ఆగమైపోయింది. ఇదిలా ఉండగానే, జిల్లాలో ఆరు లక్షల ఎకరాలలో పత్తి సాగు చేస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన బొగ్గు నీరు భూమి రవాణా సౌకర్యాలు ఉన్నాయి. టెక్స్ టైల్ లో మిల్లులను ఏర్పాటు చేస్తే 15 నుండి 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని కాటన్ ఫ్యాబ్రిక్ అని కాంపోజిట్ టెక్స్ టైల్స్ మిల్లు ఏర్పాటు చేయాలని నేతల ప్రతిపాదించారు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం 2017 లో 1200 ఎకరాల భూమి సేకరించారు. వస్త్ర తయారీ, బట్టలు కుట్టడం ఇక్కడే ఉంటుందని 2010 లో శంకుస్థాపన చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసి భూమి ఇచ్చిన వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. 100 కోట్లతో ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడిచినా ముందడుగు పడ్డ దాఖలాలు లేవు. నేతలు మాటలు నీటి మూటలుగా మిగిలాయి. ప్రభుత్వ భూములకు పాలకులు కేవలం సంరక్షకులు మాత్రమే. యజమానులు కాదన్నది నిత్య సత్యం. కానీ, ప్రభుత్వ భూములను అమ్మి వేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం నిత్య కృత్యంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన అభివృద్ధి చెందుతామని భావించి చేసిన త్యాగాలు గుర్తింపు లేకుండా పోయాయి. ఉద్యమకారుల ఊసే లేదు. పరాయి పాలన పోయినా, కార్పొరేట్ శక్తుల ఆగడాలు ఆగడం లేదు. కబ్జాల కోరలు చాస్తూనే ఉన్నాయి. సహజ వనరులు కొల్లగొట్ట బడుతూనే ఉన్నాయి. ప్రజలు, విద్యార్థి – యువజనులు, ప్రజాస్వామికవాదులు, కవులు–కళాకారులు, కార్మిక –కర్షకులు, బుద్ధి జీవులు ఒక్క తాటి పైకి వచ్చి పాలకులను నిలదీసి ప్రశ్నించగలిగితే తప్ప తెలంగాణా రాష్ట్ర భవిష్యత్తు మరింత దుర్భరమవుతుందనేది చారిత్రక సత్యం

# జమిలితో కొత్త ఎన్నికల వ్యవస్థ

దేశమంతా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే పట్టుదలతో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ప్రక్రియలో ఒక ముందడుగు వేసింది. డిసెంబర్ 17న జమిలి ఎన్నికలకు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు%-%2024, కేంద్రపాలిత చట్ట సవరణ బిల్లు%-%2024 అనే రెండు ముసాయిదా బిల్లులను లోక్‌సభలో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ప్రధాని మోదీ సూచన మేరకు ఈ బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించనున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ స్పష్టం చేశారు. దీని ద్వారా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశాలు కల్పించినట్టు అవుతుందనే భావన కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అందరూ ఊహించినట్లుగానే ఈ బిల్లులు రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నాయంటూ ప్రతిపక్షాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ప్రభుత్వం మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి రాజ్యాంగ మూల స్వరూపానికి, సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి భంగం కలిగించవని పేర్కొంది. ఈ సవరణల ద్వారా రాష్ట్రాల అధికారాలను తగ్గించడం లేదా లాగేసుకోవడం జరగదని స్పష్టం చేసింది. జమిలి ఎన్నికలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. రాజ్యాంగ సవరణలు కూడా చేయాలి కాబట్టి దీనిపై పార్లమెంట్‌లో కూడా పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయిలో భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉంటుంది కానీ, ప్రాంతీయ భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉండదనే భయంతో ఈ జమిలి ఎన్నికల విధానాన్ని సహజంగానే కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తాయి. అందులోనూ మన దేశంలో ఏ విధానం పైనైనా విభేదాలు తలెత్తగానే పార్టీలు ఆరోగ్యకరమైన చర్చను ప్రోత్సహించే బదులు త్వరపడి ఏకపక్ష నిర్ణయానికి వచ్చేస్తాయి. కీలకమైన అంశాలపై సామరస్య వాతావరణంలో చర్చ జరగడం చాలా అరుదవుతోంది. ప్రత్యర్థుల భావాలను సానుభూతితో అర్థం చేసుకునే ప్రయత్నం గానీ, తమ వాదనను సాక్ష్యాధారాలతో హేతుబద్ధంగా వివరించి ఎక్కువమందిని తమ మార్గం వైపు ఆకర్షింపజేసుకునే ప్రయత్నం గానీ మన సమాజంలో కొరవడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. రాజ్యాంగ సవరణలు కూడా చేయాలి కాబట్టి దీనిపై పార్లమెంట్‌లో కూడా పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయిలో భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉంటుంది కానీ, ప్రాంతీయ భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉండదనే భయంతో ఈ జమిలి ఎన్నికల విధానాన్ని సహజంగానే కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తాయి. అందులోనూ మన దేశంలో ఏ విధానం పైనైనా విభేదాలు తలెత్తగానే పార్టీలు ఆరోగ్యకరమైన చర్చను ప్రోత్సహించే బదులు త్వరపడి ఏకపక్ష నిర్ణయానికి వచ్చేస్తాయి. కీలకమైన అంశాలపై సామరస్య వాతావరణంలో చర్చ జరగడం చాలా అరుదవుతోంది. ప్రత్యర్థుల భావాలను సానుభూతితో అర్థం చేసుకునే ప్రయత్నం గానీ, తమ వాదనను సాక్ష్యాధారాలతో హేతుబద్ధంగా వివరించి ఎక్కువమందిని తమ మార్గం వైపు ఆకర్షింపజేసుకునే ప్రయత్నం గానీ మన సమాజంలో కొరవడుతున్నాయి. దేశమంతా ఒకేసారి ఎన్నికలు అనేది మొత్తం దేశాన్ని ప్రభావితం చేసే అంశం కాబట్టి పార్లమెంట్‌లో పూర్తిస్థాయిలో చర్చ జరగాలి. కేవలం జమిలి ఎన్నికల నిర్వహణ ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే అయితే అది వృథా ప్రయాసే అవుతుంది. ఈ విధానంపై ఇప్పుడు సర్వత్రా కనిపిస్తున్న ఆసక్తిని మన ఎన్నికల వ్యవస్థను మెరుగుపరిచే సదవకాశంగా వినియోగించుకోవడం అవసరం. ఎన్నికల సంస్కరణలు అనగానే నేర చరితులు, పార్టీల విరాళాలు, సంపన్న అభ్యర్థులు, నల్ల డబ్బుతో ప్రచారం, ఓట్ల కొనుగోలు తదితర అంశాలన్నీ ప్రస్తావనకు వస్తాయి. తరచి చూస్తే ఇవన్నీ ఒకే సంక్షోభానికి బహురూపాలు. ఒకే రోగానికున్న రకరకాల లక్షణాలు అని కూడా చెప్పుకోవచ్చు. నేతలు వ్యక్తిగతంగా అవినీతి చేసినా, పార్టీ గెలుపు కోసం చేసినా ప్రజలకు మాత్రం నష్టంలో తేడా ఏమీ ఉండదు. పోయేది ప్రజల సొమ్మే. మనం చేస్తున్న తప్పిదం ఏమిటంటే.. మనం కోరుకుంటున్న లక్ష్యాల్ని సాధించుకోవడానికి, తగిన వ్యవస్థల్ని నిర్మించుకోవడానికి కావలసిన సంస్కరణల కోసం ప్రయత్నించకపోవడం. మన దేశంలో గత ఏడు దశాబ్దాలుగా ప్రజల సమస్యలు మరింత పెరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ముసుగులో మన దేశంలో జరిగే ఎన్నికలు... ఒక తంతు మాత్రమే అని మనమంతా ఒప్పుకోక తప్పదు. అటు నేతలు, ఇటు ప్రజలు చెరోదిక్కున సమస్యను పెంచి పోషిస్తూ సంక్షోభం దిశగా వెళ్తున్నారు తప్ప, ఈ విష వలయాన్ని ఛేదించే పరిష్కారాల మీద దృష్టి పెట్టడం లేదు. పేదరికంలో ఉన్నవారు ఈ రాజకీయం ఇంతే, అవినీతిపరులైన నేతల నుంచి దక్కిందే చాలు అన్నట్టు ఓటును వృథా చేస్తున్నారు. ఈ రాజకీయం కుళ్లిపోయింది, ఎవరో దైవదూతలు వస్తే తప్ప మార్పు తేవడం కుదరదు అనుకునే చాలామంది ఆలోచనాపరులు, మధ్యతరగతి వారు ఎన్నికల ప్రక్రియ పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఈ వ్యవస్థే మంచిది కాదు, దీన్ని పూర్తిగా కూలదోసి మరో వ్యవస్థను తేవాలని మరికొందరు పిడివాదులు భావిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఉన్న వ్యవస్థను పూర్తిగా కూలదోసి, దాంతో సంబంధం లేకుండా కొత్త వ్యవస్థ వచ్చి విజయవంతమైన దాఖలాలు లేవు. కాబట్టి గతంలో మన వ్యవస్థలోని మంచిని కొనసాగిస్తూ వినియోగించుకుంటూనే, నూతన వ్యవస్థల నిర్మాణం చేసుకోవాలి. అందుకే ఇప్పుడు ఉన్న ఎన్నికల వ్యవస్థని ప్రక్షాళన చేయాలి. దేశమంతా ఒకేసారి ఎన్నికలు అనేది మొత్తం దేశాన్ని ప్రభావితం చేసే అంశం కాబట్టి పార్లమెంట్‌లో పూర్తిస్థాయిలో చర్చ జరగాలి. కేవలం జమిలి ఎన్నికల నిర్వహణ ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే అయితే అది వృథా ప్రయాసే అవుతుంది. ఈ విధానంపై ఇప్పుడు సర్వత్రా కనిపిస్తున్న ఆసక్తిని మన ఎన్నికల వ్యవస్థను మెరుగుపరిచే సదవకాశంగా వినియోగించుకోవడం అవసరం. ఎన్నికల సంస్కరణలు అనగానే నేర చరితులు, పార్టీల విరాళాలు, సంపన్న అభ్యర్థులు, నల్ల డబ్బుతో ప్రచారం, ఓట్ల కొనుగోలు తదితర అంశాలన్నీ ప్రస్తావనకు వస్తాయి. తరచి చూస్తే ఇవన్నీ ఒకే సంక్షోభానికి బహురూపాలు. ఒకే రోగానికున్న రకరకాల లక్షణాలు అని కూడా చెప్పుకోవచ్చు. నేతలు వ్యక్తిగతంగా అవినీతి చేసినా, పార్టీ గెలుపు కోసం చేసినా ప్రజలకు మాత్రం నష్టంలో తేడా ఏమీ ఉండదు. పోయేది ప్రజల సొమ్మే. మనం చేస్తున్న తప్పిదం ఏమిటంటే.. మనం కోరుకుంటున్న లక్ష్యాల్ని సాధించుకోవడానికి, తగిన వ్యవస్థల్ని నిర్మించుకోవడానికి కావలసిన సంస్కరణల కోసం ప్రయత్నించకపోవడం. మన దేశంలో గత ఏడు దశాబ్దాలుగా ప్రజల సమస్యలు మరింత పెరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ముసుగులో మన దేశంలో జరిగే ఎన్నికలు... ఒక తంతు మాత్రమే అని మనమంతా ఒప్పుకోక తప్పదు. అటు నేతలు, ఇటు ప్రజలు చెరోదిక్కున సమస్యను పెంచి పోషిస్తూ సంక్షోభం దిశగా వెళ్తున్నారు తప్ప, ఈ విష వలయాన్ని ఛేదించే పరిష్కారాల మీద దృష్టి పెట్టడం లేదు. పేదరికంలో ఉన్నవారు ఈ రాజకీయం ఇంతే, అవినీతిపరులైన నేతల నుంచి దక్కిందే చాలు అన్నట్టు ఓటును వృథా చేస్తున్నారు. ఈ రాజకీయం కుళ్లిపోయింది, ఎవరో దైవదూతలు వస్తే తప్ప మార్పు తేవడం కుదరదు అనుకునే చాలామంది ఆలోచనాపరులు, మధ్యతరగతి వారు ఎన్నికల ప్రక్రియ పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఈ వ్యవస్థే మంచిది కాదు, దీన్ని పూర్తిగా కూలదోసి మరో వ్యవస్థను తేవాలని మరికొందరు పిడివాదులు భావిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఉన్న వ్యవస్థను పూర్తిగా కూలదోసి, దాంతో సంబంధం లేకుండా కొత్త వ్యవస్థ వచ్చి విజయవంతమైన దాఖలాలు లేవు. కాబట్టి గతంలో మన వ్యవస్థలోని మంచిని కొనసాగిస్తూ వినియోగించుకుంటూనే, నూతన వ్యవస్థల నిర్మాణం చేసుకోవాలి. అందుకే ఇప్పుడు ఉన్న ఎన్నికల వ్యవస్థని ప్రక్షాళన చేయాలి.

# పేదోళ్ళ ప్లీడర్ శంకరన్న

శ్రీకాకుళం నుండి సిరిసిల్ల దాకా తెలుగునేలపై వెల్లువెత్తిన విప్లవోద్యమాల్లోని ప్రజాస్వామికాంశాలను గుర్తించి సమర్థించిన వాళ్లలో జస్టిస్ కృష్ణయ్యర్ నుండి డిసెంబర్ 1, 2024న అసువులు బాసిన చల్లా శంకర్ వరకు ఎందరో న్యాయ కోవిదులు ఉన్నారు. రాజ్యాంగ హక్కుల అమలుపైన ఉన్నత న్యాయస్థానాల్లో పోరాడుతూ పేరెన్నికగన్న ఎంతోమంది న్యాయవాదుల కన్నా, ఆ రాజ్యాంగ హక్కుల అమలు తీరును ప్రశ్నిస్తూ, అనునిత్యం రాజ్యం బెదిరింపులను తట్టుకుంటూ విచారణ కోర్టుల్లో పనిచేయడం కత్తి పైన సాము లాంటిదే. ఈ కృషిలో ఉద్యమ ప్రత్యక్ష కేంద్రమైన ఖమ్మం పట్టణంలో ఉంటూ ఒక పాత లూనాపై తిరుగుతూ ప్రజలపైన మోపిన అక్రమ కేసులను న్యాయపరంగా సవాల్ చేస్తూ, చివరకు తానే అక్రమ కేసులను ఎదుర్కొంటూ నిలబడాల్సి రావడం మామూలు విషయం కాదు. 1974లోనే తొలితరం పీడీఎస్‌యూ విద్యార్థిగా ప్రారంభమై, అత్యవసర పరిస్థితి నిర్బంధంలోనూ, తదనంతరం ప్రజాస్వామిక విప్లవ విజృంభణలోనూ, గోదావరిలోయ విప్లవోద్యమంతో పెనవేసుకుని జనశక్తి విప్లవ రాజకీయాల వకల్తాదారుగా, కోర్టుల్లో ప్రజాకార్యకర్తల న్యాయ సహాయకుడిగా పనిచేసిన కొద్దిమంది వ్యక్తుల్లో చల్లా శంకర్ ఒకరు. ప్రజా న్యాయవాదులుగా, ప్రజాస్వామిక హక్కుల కార్యకర్తలుగా పేరుగాంచిన బొజ్జతారకం, బాలగోపాల్, పొల్సాని విఠల్‌రావు, కన్నాబిరన్, పత్తిపాటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి లాంటి ఎందరో అమర న్యాయవాదులకు చల్లా శంకర్ ఏ మాత్రం తక్కువ కాదు. చల్లా శంకర్ తండ్రి చల్లా వెంకటయ్య బట్టలు కుట్టి బతికే వృత్తి చేస్తూనే తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధుడు. తల్లి రాజమ్మ ఇల్లాలుగా ఐదుగురు పిల్లల్ని పెంచి, ఇంటికి వచ్చిన ఉద్యమకారులకు విసుగులేకుండా భోజనాలు పెట్టే ప్రేమాస్పదురాలు. 1969 ఏప్రిల్ 16న చంద్ర పుల్లారెడ్డి నాయకత్వాన సాగిన పగిడేరు ప్రతిఘటనతో ఖమ్మం జిల్లాలో పురుడుబోసుకున్న విప్లవోద్యమం శంకరన్నను పీడీఎస్‌యూ కార్యకర్తగా, హేతువాదిగా, ప్రజాన్యాయవాదిగా, హక్కుల కార్యకర్తగా తీర్చిదిద్దాయి. వారసత్వంగా వచ్చిన 70 గజాల ఇల్లును అటు న్యాయవాద వృత్తికి, ఇటు ప్రజాసంఘాల విప్లవ కార్యక్రమాలకు కేంద్రంగా మార్చినాడు. తను హక్కుల కార్యకర్తగా అడవి, ఊరు, పట్టణం అనే తేడా లేకుండా కలియతిరిగినాడు. న్యాయవాద విద్యనభ్యసించి తొలి అమరుడిగా ప్రసిద్ధిగాంచిన బత్తుల వెంకటేశ్వరరావును ఆదర్శంగా తీసుకున్నాడు. అమరుడు కొండన్న నుండి పగిడేరు లక్ష్మక్క దాకా ఎందరినో కలిశాడు. కొండపల్లి సీతారామయ్య, కూర రాజన్నల నుండి చిన్న రాజన్న దాకా ఎందరికో న్యాయ సేవలందించినాడు. ఈ కార్యకలాపాల్లో రూపుదిద్దుకున్న ఆయన వ్యక్తిత్వానికి కుటుంబం ద్వారా అందిన మానవతా పరిణామాలు అదనపు సొగసుగా ఉన్నాయి. కామ్రేడ్స్ రంగవల్లి, భరత్‌ల అమరత్వం తర్వాత పలు జాగ్రత్తలు తీసుకుని నేను ఒకసారి స్వయంగా ఆయన ఇంటికి పోవాల్సి వచ్చినా ఏ మాత్రం తొణికిసలాడ లేదు. ఈ ధైర్యం కూడా ఆయనను నిత్యం వెన్నంటి నడిపించి అతన్ని గోదావరిలోయ విప్లవోద్యమానికి దృఢమైన వకాల్తాదారుగా నిలబెట్టింది. 1978 అక్టోబర్ 20న సిరిసిల్ల, –జగిత్యాల తాలూకాలు కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించిన తర్వాత, రైతాంగ ఉద్యమాలకు సంఘీభావం కూడగట్టే క్రమంలోనే 1983 వరకు, అంటే ఐదేళ్ల కాలంలో డజనుల సార్లు అరెస్టు కావడం, అనేక కేసులు, వారాల తరబడి చిత్రహింసలెదుర్కోవడం సర్వసాధారణాంశంగా ఉండేది. ఈ క్రమంలో 1977లో కన్నాభిరాన్ నాయకత్వాన నిమ్మపల్లికి నిజనిర్ధారణ బృందం తీసుకెళ్లడం, 1978 తర్వాత బాలగోపాల్, కోదండరాంలను ఆర్థిక–సామాజిక పరిశీలన కోసం సిరిసిల్ల గ్రామాల్లో జరిపిన, పరిశోధనలకు సహకరించడం, గున్నాల్ మిర్దాల్ పర్యటన, 1982లో ప్రారంభమైన ఎన్‌కౌంటర్ హత్యల నిర్ధారణలో జార్జి ఫెర్నాండెజ్ బృందం వెంట సాగడం లాంటివి నా అనుభవంలో ఉన్నాయి. గోదావరి లోయకు గుండెకాయ లాంటి ఖమ్మంలో అతని నిత్య కార్యాచరణ, అనుభవాలు ఏమిటో రికార్డు చేయవల్సి ఉండెను. అవి భవిష్యత్తు తరాలకు అందడం అవసరం. ఒక తరం అంతరిస్తున్న కాలంలో కామ్రేడ్ చల్లా శంకర్ స్మృతిలో ఒక పుస్తకం తీసుకురావాలని చొరవ చూపిన వారందరూ అభినందనీయులు. డిసెంబర్ 22న తలపెట్టిన "పేదోళ్ళ ప్లీడర్ శంకరన్న" స్మృతులు అజరామరం కావాలి, ఆయన సంస్మరణ సభ విజయవంతం కావాలి.



# బింగిస్వామి దంపతులను సన్మానించిన రామకోటి రామరాజు


సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం నాడు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (%uజీఖ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి కురుమ జన్మదినం పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు బింగి స్వామి దంపతులను శాలువాతో సత్కరించి భద్రాచల ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ బింగి స్వామి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ, సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ కురుమ సమాజానికి సహాయ



సహకారాలు అందిస్తూ పలువురి మన్ననలు పొందుతున్న బింగిస్వామి కురుమ జన్మదినం సందర్భంగా వారికి చిరు సత్కారం చేయడం జరిగిందని అన్నారు.

# మంత్రి, కలెక్టర్ సార్ మా బాధని అర్థం చేసుకోండ

ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : కోయగూడ ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ గ్రామం లో అంగన్వాడీ సెంటర్ 2 కి 2024-2025 సంవత్సరం పథకం ద్వారా కొత్త బిల్డింగ్ మంజూరు అయ్యిందని, పంచాయతీ రాజ్ చెప్పడం జరిగిందన్నారు. సీడీపీఓ వచ్చి వెంటనే పనులు ప్రారంభించాలని ఆనడం తో బిల్డింగ్ లేక ప్రస్తుతం పైక భవనం లో ఉంట్టు పిల్లలకి పౌష్టిక ఆహారలు ఇస్తూ రోజు వారి కార్యక్రమాలు నడిపస్తున్నారు. ఇప్పుడు ఉన్నది పోయింది, పనులు ప్రారంభం అయ్యాక నిధులు లేవు పనులు ఆపండి ఆనడం తో ఇప్పుడు పిల్లల భవనం లేక స్కూల్ ఆవరణ లో కూర్చుంటున్నారు. కావున ఇట్టి విషయం లో గౌరవ మంత్రి, కలెక్టర్ గారు బిల్డింగ్ మంజూరు కి నిధులు ఇవ్వగలరని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు



# 38వ మహా అన్నదాన ప్రసాద వితరణ

నర్సంపేట డివిజన్ తెలంగాణ సే 21 డిసెంబర్ 2024 శనివారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ్ శంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం ఆలయ అర్చకులు ఫ్రాన్స్ పూజ నిర్వహణలో 38వ మహా అన్న ప్రసాదం వితరణ దాతలుపెద్ది కళ్యాణి వంశీధర్ దంపతుల కూతురు వరహి, శీలం నాగలక్ష్మి రమా కిషోర్ రెడ్డి దంపతుల కూతురు శ్రేష్ట జన్మదిన స్వాతి సుఖేష్ కుమార్ పాకాల భవాని చక్రపాణి రక్షపేట వరంగల్ మదనపల్లి అనితాదేవి ఉపేందర్ దంపతుల కుమారుడు శ్రావణ్ కుమార్ రమ్య దంపతుల కూతురు రితన్య మొదటి జన్మదిన వేడుక సాద్విక ఐదవ జన్మదినం పెద్ది మాధవి శ్రీధర్ వరంగల్ వాస్తవ్యులు గుణిశెట్టి శ్రావణి శ్రీధర్ లు పాల్గొనగా నూతన వస్త్రాలు స్వీకరించి దాతల నామ గోత్రాలతో పూజలు అభిషేకలు నిర్వహించగా నైవేద్యం శిరస్సుపై ధరించి పదిని తాంబడి జ్యోతులు వెలిగిస్తూ మాలదర స్వాములకు భక్తులకి మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది 22 డిసెంబర్ ఆదివారం ఉ దయం 9:30 కి ఆలయంలో దివ్య పడిపూజ పుష్పాభిషేక మహోత్సవంలో స్థానిక నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి పరివార సైన్యం పాల్గొనగా స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహిస్తూ మహా అన్నదానం నిర్వహించగా మాలదరస్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ దొడ్డ వేణు మల్యాల రాజు భరత్ కార్తీక్ నాతో పాటు ఆలయ కమిటీ బృందం గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము శ్రీధర్ మ(రి రాజు సాయి పటేల్ దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వెనుకకు తీసుకోవాలి

**– దేశ ప్రజలకు అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలి**




ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్: ఏటూరునాగారం : అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తక్షణమేఉ వసంహరించు కోవాలని ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల జరిగిన సందర్భంగా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని వెంకటరెడ్డి,దావూద్ లు డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని దేశంలో బడుగు, బలహీన వర్గాల మధ్య కులం, మతం పేరిట చిచ్చు పెడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కుట్రాలు మానుకోవాలని అన్నారు. రాజ్యాంగ పలాలను అనుభవిస్తూ నేడు కేంద్ర హోంశాఖ మంత్రి పదవి అనుభవిస్తున్న అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఇది అంబేద్కర్ పై మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న కోట్లాదిమంది అణగారిన వర్గాల వారికి జరిగిన అవమానమని అన్నారు భారత ప్రజలపై మనువాద భావాజాలాన్ని దుర్దేశంతో రుద్దేందుకే ఈ రకంగా బిజెపి నాయకులు ప్రవర్తిస్తున్నారని ఇకనైనా ఇలాంటి విధానాలకు స్వస్తి పలకకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వెంకటరెడ్డి. దావూద్ లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చిటమట రమేష్, బండారి నరసింహులు, బోటా కృష్ణ, ఎండి యాకూబ్, తోలం కృష్ణయ్య, తోకల రవి, సాదు రాకేష్, ఎన్ కృష్ణ, కోకిల బాలు, సోడి అశోక్, మడికొండ రాకేష్, గోగు మల్లయ్య, తోలే ముత్తయ్య, భూటాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండలో ఈనెల 26న శ్రీ ఉగ్ర లక్ష్మి నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం

**– రాచప్ప సమితి ప్రధాన సలహా దారులు కదారు అంజిరెడ్డి**



యదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్నారాయణపూరం రాచకొండలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం నందు ఈనెల 26 వ తేది గురువారం నాడు అంగరంగ వైభవంగా స్వామి వార ల కళ్యానోత్సవం జరగనుందని రాచప్ప సమితి ప్రధాన సలహా దారులు కదారు అంజిరెడ్డి మాట్లాడుతూ. స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామి హోమం, స్వామి వారల కళ్యాణ మహోత్సవం స్వామివారి తీర్థ ప్రసాదాలు, సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలో వెలిసిన చారిత్రక శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి (భూపతి గుడి) తుంబాయి తాండా గ్రామంలో రాచకొండ, అత్భుతమైన ప్రదేశం, అలనాడు అనగా 655 సంవత్సరాల, క్రితం రేశర్ల వంశీయులు, మూడవ సింగ భూపాలుడు. రాచకొండ ను తెలంగాణ రాజధాని గా చేసుకుని ఈ గుడి నిర్మాణం గావించి, శత్రు దురుభేద్యంగా రాచకొండను తీర్చిదిద్ది. ఈ గుడిని అనగా భూత, ప్రేత శత్రువులను ఎదుర్కొనేందుకు ఉగ్ర లక్ష్మి నర్సింహ్మా స్వామి. ఉత్తర దిశలో మధ్య భాగం లో మహాశివుడు, దక్షిణ వైపు వీరభద్రుడు, చండి దేవి, కాల భైరవుడు సాక్షాతు రాజులు నిర్మించారని, చరిత్ర ఆనవాలు మనకు గోచరిస్తాయి. అప్పటి నిర్మాణానికి ఇంజనీర్లు కృషి, శిల్ప నైపుణ్యత, ప్రతిథ, శైలి, నేడు నగరం లో సున్న మెట్రో పిల్లర్లు చక్కటి ఉధాహరణ. గుడి ఆరు బైట నాగదేవత, కాల భైరవుడు, ఆంజనేయులు స్వామి వారాలను తిలికించవచ్చు. ప్రతి ఏటా డిసెంబర్ నెల స్వాతి నక్షత్రం రోజు వార్షిక కళ్యానోత్సవం కడు వైభవంగా రాచప్ప సమితి ఆధ్వర్యంలో సుదర్శన హోమం దంపతులచే నిర్వహించబడుతుంది. భక్తులకు అన్నదాన వితరణ జరుగుతుంది, భక్తులకు కొండంత అండ భూత, ప్రేత, పీడిత నివారణ, కోరుకున్న మొక్కులకు శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి రక్షణ కల్పిస్తారని భక్తుల నోటా మాట, సర్వేజనా సుఖీభవతు, జై ఉగ్ర లక్ష్మీ నరసింహస్వామి కి ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని, రాజప్ప కమిటీ సమితి స్వామివారి కృపకు పాతులు కావాలని రాచప్ప సమితి ప్రధాన సలహా దారులు కదారు అంజిరెడ్డి కోరుతుంది.

# ఐటీడీఏలో రాజీవ్ ఆరోగ్యశ్రీ అవగాహన సదస్సు

ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరునాగారం ఆధ్వర్యంలో ఐ టి డి లో పనిచేస్తున్నటువంటి దినసరి వేతన ఉద్యోగస్తులకు ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన సదస్సు జరిగింది. ఐటీడీ ఏ లో పనిచేస్తున్న 48 మంది దిన సరి ఉద్యోగుల కు ఆరోగ్యశ్రీ సౌకర్యం కల్పించాలని ఇటీవల ఆరోగ్యశ్రీ ఉన్నతాదికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్ పిలిచి ఆరోగ్యశ్రీ గురించి అడిగి తెలుసుకున్నారు. శనివారం రోజున అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో సురేష్ బాబు, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఐటీడీఏ ఏటూరునాగారం కొండలరావు జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, మహేందర్ ప్రోగ్రామ్ మేనేజర్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ విక్రమ్, టీంలీడర్ సుమన్, 5.ఆరోగ్యామిత్ర కొండా రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ విక్రమ్, టీంలీడర్ సుమన్ లు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సంవత్సరానికి 10 లక్షలు సాయం అందిస్తుందని అది ఒక కుటుంబానికి వర్తిస్తుందని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, కాలేయం ఎముకలు సంబందించినవి, పక్షవాత%శీ% మొదలగు వ్యాధులు వస్తాయని తెలిపారు. అదేవిధంగా 1835 రోగాలకు ఆరోగ్యశ్రీ స్కీమ్లో ఉచితంగా వైద్యం అందించబడుతుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేటు దావఖానలు 88 ఉన్నాయన్నారు. ఏ వ్యాధి ఏ హాస్పిటల్లో వస్తుందో తెలిపారు. ఎవరికైనా ఏమైనా ఆకస్మాత్తుగా జరిగిన , హాస్పిటల్ కి వెళ్లిన మొదట మీరు ఆరోగ్య మిత్ర కౌంటర్ దగ్గరికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. ఏమైనా సలహాలు సూచనలు కావాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 104 కు కాల్ చేయవచ్చు అని కూడా తెలియజేశారు. ములుగు జిల్లాలో డయాలసిస్ రోగులు ఉన్నట్లయితే సి ఎస్ సి ఏటురునాగారం నందు డయాలసిస్ సెంటర్ ను సంప్రదించవచ్చని వారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్రలు సరస్వతి రాంబాబు శివ,ఐటిడీల పని చేస్తున్నటువంటి దినసరి ఉద్యోగులు, అధికారులు ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**– ఎరిమేలిలో ఉన్న వావర్ ను అయ్యప్ప స్వాములు ఎవ్వరు కూడా దర్శించుకోకూడదు**

చౌటుప్పల్ మండలం (తెలంగాణ సేన) : డిసెంబర్ 21 ఈరోజు 21/12/2024 శనివారం అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణనను కోగంటి సూర్యచంద్ – సుష్మ దంపతులు కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాత మాట్లాడుతూ శ్రీ పూర్ణా పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మాలవేసి మండల దినములు పవిత్ర దీక్షలు చేసి ఎరిమేలి మసీదులో ఉన్న వావర్ దర్శించుకుంటున్నారు అయ్యప్ప స్వామికి ఎరిమేలి మసీదులో వావర్ కు ఎలాంటి గురు శిష్యుల సంబంధాలుగాని లేవు కొంతమంది కావాలని సృష్టించినవి అందువలన అయ్యప్ప పవిత్ర మాలవేసి వావర్ దర్శించుకోవడం హిందూ ధర్మానికి విరుద్ధం ఎవ్వరు కూడా అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన హిందూ భక్తులు ఎవ్వరు కూడా వావర్ దర్శించుకోకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ ,గురుస్వామి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, డాక్టర్ సుమన్ కళ్యాణ్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్ గౌడ్ , బోరెం రాజశేఖర్ రెడ్డి, కుంటల శశికాంత్, కొలను స్వామిదాస్ చోల్లేటి పాండురంగచారి ,గంట నాగరాజు పాశం కృష్ణ ,పాశం సాయికుమార్, బైరు వెంకటేశం తూర్పాటి గోపీచంద్, తదితరులు పాల్గొన్నారు



# రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ తెరతీసిన అక్రమ కేసుల డ్రామా ను ప్రజలు గమనిస్తున్నారు: బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్



బీఆర్ఎస్ ని రాజకీయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఎదుర్కోలేక ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను లక్ష్యం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిన అక్రమాకేసుల డ్రామాను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కేటీఆర్ గారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కక్షసాధింపు చర్యలు చేస్తు%శీ%దన్నారు.2023 లో దేశంలో అనేక నగరాలను కాదని హైదరాబాద్ ను ఫార్ములా-ఈ రేస్ కోసం ఎంచుకోవడం మనకు గర్వకారణం. ఈ రేస్ నిర్వహించిన ప్రముఖ నగరాల్లో న్యూయార్క్,లండన్,బెర్లిన్,బీజింగ్ వంటి నగరాల సరసన హైదరాబాద్ ను నిలబెట్టింది కేటీఆర్. కానీ కాంగ్రెస్ రాగానే కేవలం కక్షసాధింపు గా ఈ రేస్ ను రద్దు చేసింది. ఇప్పుడు కేటీఆర్ గారి మీద అక్రమ కేసులో నమోదు చేసింది ఈ రేవంత్ ప్రభుత్వం. అసలు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులకు కట్టిన ఫీజును పట్టుకొని అవినీతి అనడమే తప్పు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బ తీసే దుందుడుకు చర్యలు రేవంత్ రెడ్డి పతనానికి దారి తీస్తాయి.నిజం న్యాయస్థానాల సాక్షిగా తేలుతుంది. ప్రజా కోర్టులో కూడా రేవంత్ రెడ్డి కి శాస్తి జరగడం ఖాయం. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేక రేవంత్ రెడ్డి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులతో భయాందోళనలకు గురిచేసే ప్రయత్నం చేయడం ఆయన అమాయకత్వం తప్ప మరొకటి కాదన్నారు. చిల్లర వ్యవహారాలు మమ్మల్ని బయపెట్టలేవన్నారు.మేము కేసీఆర్ సైనికులం , తెలంగాణ ఉద్యమ పోరాట వీరులమన్నారు. అక్రమ కేసులతో బయపడేదిలేదని బంగారు వెంకటేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు చాపల రవిశంకర్, గంట పురుషోత్తం, గంగాదేవి గణేష్ ,ఏనుగుల మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత

**-- మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో**

మునుగోడు మండలం : డిసెంబర్ 22మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సహకారంతో పులిపలుపుల గ్రామం పంచాయతీ పరిధిలోని అనంతుల జ్యోతి 26000, ఖమ్మంపాటి సురేష్ 12000, మునీర్ భాష 24000, ఖమ్మంపాటి రాజు17500, వి.రాములు 5500, రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరయ్యాయి అదేవిధంగా మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు కాంగ్రెస్ నాయకులు మరియు ధోటి నారాయణ తో పాటు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ముత్తార్ భాష, బొడ్డు పెల్లి నగేష్, జనగాం లింగస్వామి, బొలుగురు గోపి తదితరులు పాల్గొన్నారు..



# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్లు హెల్త్ ఎడ్యుకేటర్ లో సమీక్ష సమావేశం

ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరు వైద్యాధికారి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్లు, హెల్త్ ఎడ్యుకేటర్, హెల్త్ సూపర్వైజర్స్ ,ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సమీక్ష సమావేశాన్ని ఏటూరునాగారం లోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో నిర్వహించారు. సమావేశం లో సిబ్బందిని ఉద్దేశించి జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కువ సంఖ్యలో ప్రసవాలు అయ్యేటట్లు చూడాలని సిబ్బంది కోరారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉన్నందున సిబ్బందిని అభినందిస్తూ, నమోదైన గర్భిణీ స్త్రీల లో రక్తహీనత గల వారిని గుర్తించి, వారిపై, ప్రత్యేకమైన శ్రద్ధతో నాణ్యమైన వైద్య సేవలు అందించి, సుఖవంతమైన ప్రసవాలు జరిగేటట్లు చూడాలని సిబ్బందిని కోరారు. అబార్షన్లకు గల కారణాల సమాచారాన్ని తెలుసుకొని భవిష్యత్తులో తిరిగి మళ్లీ అబార్షన్లు జరగకుండా చూడాలని సిబ్బందిని కోరారు .జాతీయ అసంక్రమిక వ్యాధుల వ్యాధులు, మధుమేహము, హైపర్ టెన్షన్ మూడవ విడత స్క్రీనింగ్ 100% కావాలని, మొదలు అబా కార్డు క్రియేషన్, ఫాలోప్, స్క్రీనింగ్ చేయాలని సిబ్బందికి తెలిపారు. జాతీయ టీబీ నియంత్రణ కార్యక్రమము లోని భాగంగా ప్రతి ఆశ నెలకు 10 తేముడా పరీక్షలు చేసినప్పుడే టీబీ నోటిఫికేషన్ పెరుగుతుందని టిబి వ్యాదిగ్రస్తులను ప్రత్యేకమైన నిశ్చయ్ పోర్టల్ నమోదు చేయాలని, టీబీ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ గావించి రెగ్యులర్గా మందులను వాడేటట్లు చూడాలని సిబ్బందికి తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో, సరియైన సమయంలో పిల్లలకు టీకాలు ఇవ్వాలని, ముందస్తుగా డ్యూ లిస్టు, తయారు చేసుకొని టీకాలు ఇచ్చే కేంద్రానికి తీసుకువచ్చి టీకాలు పిల్లలకు ఇప్పించేటట్లు ఆశాలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. సుమలత, డాక్టర్. మమత, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యమునా, రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ,హెల్త్ ఎడ్యుకేటర్. స్వరూప రాణి సూపర్వైజర్స్ గంగ, ఖలీల్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జన సైనికుడు కుటుంబానికి 5 లక్షల రూపాయలు భీమా చెక్కు

చౌటుప్పల్ మండలం: డిసెంబర్ 21ప్రతి జన సైనికుడికి వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ నాయకులు పర్నె శివారెడ్డి మునుగోడు నియోజకవర్గం లో 300 పైగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశారు.ల జనసేన క్రియాశీలక సభ్యులు సంస్థాన్ నారాయణపురం కి చెందిన గంగాపురం వెంకటేశం కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు గంగాపురం మౌనిక కి రూ.5 లక్షల రూపాయల బీమా చెక్కు అందించేలా కృషి చేశారు. జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ ఈరోజు మధ్యాహ్నం హైద్రాబాద్ లోని కేంద్ర పార్టీ కార్యాలయం లో ఈ భీమ చెక్కు ను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,రాధ రాజలింగం, కావ్య, నియోజకవర్గ'ంకులురవీందర్ రెడ్డి , పర్నె శివారెడ్డి, తోర్పునూరీ లింగస్వామి గౌడ్ మెగావత్ రాజు నాయక్. తదితరులు పాల్గొనడం జరిగింది.



5 లక్షల రూపాయల బీమా చెక్కును అందజేస్తున్న నేమూరి శంకర్ గౌడ్, పర్నె శివారెడ్డి

# రైతులే ఆదర్శం..

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతు బంధు రూపంలో ఖర్చు చేసింది. సాగులో లేని భూములకు, గుట్టలు, లే-అవుట్లకు, నేషనల్ హైవేస్‌కు కూడా రైతు బంధు ఇచ్చారు. రూ.72,817 కోట్లలో దాదాపు రూ.22వేల కోట్లు అనర్హులకు ఆయాచిత లబ్ది చేకూర్చారు' అని సీఎం వివరించారు.



**రాళ్లకు.. గుట్టలకు ఇద్దామా..**

'ఇప్పుడు కూడా రాళ్లకు, గుట్టలకు, రహదారులకు మనం రైతు భరోసా ఇద్దామా? గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారి కూడా రైతు బంధు ఇచ్చారు. ఆమన్ గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా ఇచ్చారు. క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారు. వాళ్ల అనుయాయులు కొందరు నకిలీ పట్టాల ద్వారా కూడా రైతు బంధు పొందారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50కి.మీ పరిధిలో 70 నుంచి 80 శాతం వ్యవసాయం చేయడం లేదు. కానీ గతంలో హైదరాబాద్ చుట్టుపక్కల 3 కోట్ల ఎకరాలకు డబ్బులు ఇచ్చుకుంటూ వెళ్లారు' అని రేవంత్ రెడ్డి వివరించారు.'రైతు బంధు రూపంలో వేలాది కోట్ల కొల్లగొట్టారు. 80 వేల పుస్తకాలు చదివిన మేథస్సుతో రైతు భరోసాపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సూచనలు ఇస్తారని మేం భావించాం. చివరి పేద వాడికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందజేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్ని అందరికీ ఇవ్వాలంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకోమంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకుంటే వాళ్లలాగే మేం ఇక్కడ ఉండం' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**రైతులే ఆదర్శం..**

'మాకు రైతులు ఆదర్శం.. రైతు సంక్షేమమే మాకు ముఖ్యం. సభలోకి వస్తే సమాజం ముందు తల దించుకోవాల్సి వస్తుందనే ఆలోచనతో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదేమో. రాళ్లు రప్పలు, గుట్టలు, రియల్ లే అవుట్లకు, నేషనల్ హైవేలకు రైతు భరోసా ఇద్దామా? ప్రతిపక్షంగా ఒక స్పష్టమైన సూచన ఇవ్వండి. మీ సూచనలు సహేతుకమైతే మేం వినడానికి సిద్ధంగా ఉన్నాం' అని రేవంత్ స్పష్టం చేశారు.'2019లో నేను పార్లమెంటులో రైతు ఆత్మహత్యలపై అడిగిన ప్రశ్నకు సభలో సమాధానం ఇచ్చారు. 2014, 2015, 2016 కు సంబంధించి రైతు ఆత్మహత్యలపై సభలో సమాధానం ఇచ్చారు. ఏపీలో 2014లో 160, 2015లో 516, 2016లో 239 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మహారాష్ట్రలో దేశంలోనే అత్యధికంగా 2014లో 2568, 2015లో 3030, 2016లో 2550 రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్ల ఏలుబడిలో తెలంగాణ రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో 2014లో 898, 2015లో 1358, 2016లో 632 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**సిగ్గుచేటు..**

'మనకంటే అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇన్ని ఆత్మహత్యలు జరగలేదు. ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్రంలో ఇన్ని ఆత్మహత్యలు జరగడం సిగ్గుచేటు. వాళ్లు తల దించుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. గొప్పలు చెప్పుకుంటున్నారు. రైతులకు వాస్తవాలు తెలుసు కాబట్టే వాళ్లకు కర్రు కాల్చి వాత పెట్టారు. ఏడాదిలో మేం ఏం చేశామని ఇన్నిసార్లు అడుగుతున్నారు.. పదేళ్లలో మీ హయాంలో ఏం జరిగిందో వెనక్కి తిరిగి చూసుకోండి. ఐదేళ్లలో లక్ష రూపాయల రుణమాఫీకి వాళ్లు ఖర్చు చేసింది రూ.16,143 కోట్లు. అది కేవలం మిత్తికే సరిపోయింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక వీళ్లు చేసిన రుణమాఫీ రూ.11, 909 కోట్ల 31 లక్షలు మాత్రమే' అని ముఖ్యమంత్రి వివరించారు.'మీరు చేసిన రుణమాఫీ కేవలం రూ.3384 కోట్లు మాత్రమే... ఇదీ మీ చరిత్ర. పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ రూ.27వేల కోట్లు. 27 రోజుల్లో దేశంలో ఎక్కడా లేని విదంగా మొదటి ఏడాదిలోనే 25,35,963 రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసి మా ప్రభుత్వం రైతుల రుణం తీర్చుకుంది. ఇది మా గొప్పతనంగా మేం అనుకోవడంలేదు. ఇది మా బాధ్యతగా భావిస్తున్నాం. మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ. సోనియా దగ్గరికి వెళ్లి బొక్కబోర్ల పడిన సంగతి మరిచిపోయారు. కృతజ్ఞత లేని మనుషులు వాళ్లు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు.

# రాష్ట్రంలో నో బెనిఫిట్ షో!

'సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి.. డబ్బులు సంపాదించుకోండి.. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి.. షూటింగ్‌కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి.. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు" అని సినిమా ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరికలు పంపారు. తాను కుర్చీలో ఉన్నంత వరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. అసెంబ్లీలో సీఎం రేవంత్? రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈనెల 4న పుష్ప -2 విడుదలవుతుందని, అదే రోజు హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని బందోబస్తు కావాలని సంధ్య థియేటర్ యాజమాన్యం ఈనెల 2న చిక్కడపల్లి పీఎస్‌లో దరఖాస్తు చేశారని చెప్పారు. ఈనెల 3న థియేటర్? రాసిన లేఖకు పోలీసులు రాతపూర్వక సమాధానం ఇచ్చారన్నారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈనెల 4న పుష్ప -2 విడుదలవుతుందని, అదే రోజు హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని బందోబస్తు కావాలని సంధ్య థియేటర్ యాజమాన్యం ఈనెల 2న చిక్కడపల్లి పీఎస్‌లో దరఖాస్తు చేశారని చెప్పారు. ఈనెల 3న థియేటర్ రాసిన లేఖకు పోలీసులు రాతపూర్వక సమాధానం ఇచ్చారన్నారు."

సంధ్యా థియేటర్?కు వెళ్లి, రావడానికి ఒకే మార్గం ఉందని, చుట్టు పక్కల ఇతర థియేటర్లు, రెస్టారెంట్లు ఉన్నాయని అందులో తెలిపారని వివరించారు. సంధ్య థియేటర్? పరిసరాల పరిస్థితుల దృష్ట్యా సెలబ్రిటీలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారని సీఎం అసెంబ్లీలో వెల్లడించారు. వచ్చే జనాలను నియంత్రించడం సాధ్యం కాదని చెప్పారని సభలో సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు.

పోలీసులు వద్దన్నా హీరో వచ్చారు : సంధ్య థియేటర్? యాజమాన్యం ఇచ్చిన లేఖను తిరస్కరించామని సీఎం రేవంత్? రెడ్డి సభలో చెప్పారు. ఈనెల 2న సంధ్య థియేటర్? యాజమాన్యం లేఖ ఇస్తే 3న తిరస్కరించామన్నారు. అయినా వాహనం రూఫ్?టాఫ్? నుంచి చేతులు ఊపుతూ ర్యాలీ చేశారన్నారు. హీరో, హీరోయిన్?, ప్రొడ్యూసర్? థియేటర్?కు రావొద్దని అప్పుడే చెప్పామన్నారు. కానీ పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా రాత్రి 9.30 గంటల సమయంలో హీరో థియేటర్?కు వచ్చారని సీఎం వివరాలు వెల్లడించారు. నేరుగా థియేటర్?కు వచ్చి సినిమా చూసి వెళ్లిపోతే ఈ ఘటన జరిగేదే లేదో నాకు తెలియదని సీఎం చెప్పారు. ఎక్స్? రోడ్డు చౌరస్తా ముందే నుంచి రూఫ్?టాఫ్? ద్వారా రోడ్? షో చేస్తూ థియేటర్?కు వచ్చారని పేర్కొన్నారు. ఆ సమయంలో చుట్టూ ఉన్న ఏడెనిమిది థియేటర్లలో ఉన్న అభిమానులు ఇక్కడికే వచ్చారన్నారు. దీంతో హీరో కారు లోపలకు పంపించేందుకు గేటు తెరిచారన్నారు.

ఏసీపీ చెప్పినా వినలేదు : థియేటర్ సిబ్బంది తీరుపై ఆగ్రహించి చివరకు హీరో వద్దకు వెళ్లారని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. థియేటర్ బయట ఉన్న వేలాదిమందిని అభిమానులను నియంత్రించలేక శాంతిభద్రతలు చేజారిపోయాయని చెప్పారన్నారు. థియేటర్ నుంచి వెళ్లిపోవాలని హీరోను ఏసీపీ కోరారన్నారు. సినిమా పూర్తయ్యేంతవరకు ఉంటానని హీరో చెప్పినట్లు సిటీ కమిషనర్ నాతో చెప్పారని సీఎం పేర్కొన్నారు.

"థియేటర్? బయట ఉన్న పరిస్థితి దృష్ట్యా డీసీపీ నేరుగా హీరో వద్దకు వెళ్లారు. బయట ఒకరు చనిపోయారు, మీరు వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారు. మీరు వెళ్లకపోతే పీఎస్?కు తీసుకెళ్లాల్సి ఉంటుందని హీరోకు చెప్పారు. దీంతో రాత్రి 12 గంటలకు థియేటర్? నుంచి బయటకు వచ్చారు. తల్లి చనిపోయిందని, బాలుడు చావు బతుకుల మధ్య ఉన్నారని చెప్పారు. పరిస్థితి బాగాలేదని చెప్పినా వాహనంపైకి ఎక్కి చేతులు ఊపారు. ఈ ఘటనలో కేసు నమోదు చేసి కొంద మందిని అరెస్టు చేశారు."

హీరోను పీఎస్?కు తరలిస్తే తిట్టారు : ఘటన తర్వాత 11 రోజులకు పోలీసులు హీరో ఇంటికి వెళ్లారు. కేసు నమోదు అయిందని హీరోకు పోలీసులు చెప్పారు. ఘటనలో ఏ11గా కేసు నమోదు అయిందని చెప్పారు. పోలీసుల పట్ల అల్లు అర్జున్? దురుసుగా ప్రవర్తించారు. విచారణలో భాగంగా హీరోను పోలీసులు పీఎస్?కు తీసుకెళ్లారని తెలిపారు. హీరోను పీఎస్?కు తీసుకెళ్తే కొందరు నేతలు తనను తిడుతూ పోస్టులు పెట్టారని అసహనం వ్యక్తం చేశారు. రూ.30 వేల ఉద్యోగం చేసుకునే వ్యక్తి రూ.12 వేలతో 4 టికెట్లు కొని సినిమాకు వెళ్లారని అన్నారు. కుమారుడు అల్లు అర్జున్? అభిమాని అని సినిమాకు తీసుకెళ్లారని వివరించారు.

చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా : 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లలేదని సీఎం రేవంత్? రెడ్డి అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏ రకమైన మానవత్వం అని సీఎం ప్రశ్నించారు. మానవత్వం లేని వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ హీరో దైవస్వరూపుడు.. ఆయనను ముట్టుకుంటారా అంటూ ఒక నేత ట్వీట్? చేశారని ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో షూటింగ్?లు జరగవద్దన్న నేతలు.. ఆ హీరోను భగవత్? స్వరూపుడు అన్నారని ఆగ్రహించారు.

చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేకుండా చావుకు కారణమైన వారిని పీఎస్?కు తీసుకెళ్తే తప్పుపడుతున్నారని దుయ్యబట్టారు. ఈ ఘటనలో ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నించారన్నారు. ఈ ఘటనలో సీఎంను నీచమైన భాషలో తిట్టారని చెప్పారు. సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని టికెట్ల రేట్లు పెంచుకునేందుకు, స్పెషల్? షోలకు అనుమతి ఇచ్చామని సీఎం రేవంత్? రెడ్డి అసెంబ్లీలో వివరణ ఇచ్చారు.

# సబ్జెక్ట్ లేనోడికి వదురుడు ఎక్కువ.. చేతగానోడికి ఏతులెక్కువ..

సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ప్రసంగం తీరు.. మైకులో రంకెలు వేసి, గజ్జెల లాగేసుకుని.. పోతురాజు తీరుగా పడేల్ పడేల్‌మని ఆయనది ఆయనే కొట్టుకుని పారిపోయినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ఎల్పీలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. అబద్ధాలను అడ్డుకునేటోడు లేడు.. ఆపటోడు లేడని విమర్శించారు. పదేండ్ల పాట తప్ప కొత్తగా చెప్పింది లేదు.. చేసింది అంతకన్నా లేదని అన్నారు. సబ్జెక్ట్ లేనోడికి వదురుడు ఎక్కువ.. చేతగానోడికి ఏతులెక్కువ అని సెటైర్ వేశారు. ముఖ్యమంత్రిగా నీకు మైక్ దొరకడమే రేవంత్ రెడ్డికి ఉన్న అనుకూలత అని హరీశ్‌రావు అన్నారు. అదే మైక్ తమకు ఇవ్వద్దని ముఖ్యమంత్రే స్పీకర్‌కు చెప్పాడని తెలిపారు. ఇప్పటికే చాలా అబద్ధాలు చెప్పా.. బీఆర్ఎస్‌కు మైక్ ఇస్తే.. నా అబద్ధాలను బయటపెడతారంటూ.. మైక్ ఇవ్వద్దని పరోక్షంగా స్పీకర్‌కు చెప్పి బయటకు పారిపోయాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి తెలిసింది గోరంత అని అన్నారు. ఆయన చెప్పేదంతా అబద్ధాలే అని పేర్కొన్నారు. అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి.. ఇవాళ అసెంబ్లీలో కూడా అబద్ధాలతోనే పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మూసీ కాలుష్యం కంటే.. ముఖ్యమంత్రి నోటి కాలుష్యం ఎక్కువైందని అన్నారు. ఇవాళ జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కటన్నా నిజం చెప్పావా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి గొంతు చించుకోవడం తప్ప చేసిందేమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. అబద్ధాలు చెప్పడంలో గిన్నిస్ రికార్డును రేవంత్ రెడ్డి బద్ధలగొడుతున్నారని అన్నారు. రేవంత్ అబద్ధాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఆ దేవుడే కాపాడాలేమో అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి చేసిన రెండు గంటల ప్రసంగంలో రైతు భరోసా ఎప్పుడిస్తారో? ఎంతిస్తారో? ఒక్క ముక్క కూడా చెప్పలేదని హరీశ్‌రావు విమర్శించారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును కడితే రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఆయన మాట నమ్మి చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా ఉన్న రుణాన్ని కట్టేశారు..

## పుష్ప-2 సినిమాతో ఆఖరు...




సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాలుడు శ్రీతేజ్ ను తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సాయంత్రం పరామర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడారు. పుష్ప-2 ప్రీమియర్ షో చూసేందుకు రేవతి అనే మహిళ తన భర్త, కుమారుడితో శ్రీతేజ్ థియేటర్ వద్దకు వచ్చారని, అదే సమయంలో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూసేందుకు జనం ఎగబడ్డారని కోమటిరెడ్డి వెల్లడించారు. ఈ తొక్కిసలాటలో రేవతి, అమె కుమారుడు కిందపడిపోయారని... రేవతి మృతి చెందగా, శ్రీతేజ్ బాగా దెబ్బలు తగిలాయని వివరించారు. ఇంత జరిగినా హీరో గానీ, నిర్మాత గానీ ఏమీ పట్టించుకోకుండా వెళ్లి థియేటర్ బాల్కనీలో కూర్చుని సినిమా చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు. థియేటర్ బయట పరిస్థితి ఏమీ బాగా లేదు సార్... మీరు వెళ్లిపోండి అని ఏసీపీ చెప్పినా వినిపించుకోకపోవడంతో, డీసీపీ వెళ్లి గట్టిగా మందలింపు ధోరణితో చెప్పాల్సి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ, సినిమా అయిపోయే దాకా చూసి, మళ్లీ వాహనం రూఫ్ టాప్ నుంచి చెయ్యి ఊపుకుంటూ వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. "అక్కడ రేవతి, ఆమె బిడ్డ పరిస్థితి గురించి సినిమా వాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. సినిమా చూడ్డానికి వచ్చిన వాళ్లు స్పందించడంతో, ఆమెను, ఆమె కొడుకును ఆసుపత్రికి తరలించారు. రేవతి చనిపోయింది. ఆమె కొడుకు చికిత్స పొందుతున్నాడు. ఇవాళ ఆ బిడ్డను చూసేందుకు ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్లతోనూ, ఆసుపత్రి యాజమాన్యంతోనూ మాట్లాడాను. వెంటిలేటర్ తీసేసి, గొంతు వద్ద రంధ్రం చేసి శ్వాస అందిస్తున్నారు. పైపుల ద్వారా ఆహారం అందిస్తున్నారు... అబ్బాయి చాలా బలహీనంగా ఉన్నాడు. మృతి చెందిన రేవతికి ఆత్మశాంతి కలగాలని, ఆమె కుమారుడు త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. ఆ రోజున పోలీసుల అనుమతి లేకుండానే చిత్రబృందం థియేటర్ వద్దకు వచ్చింది. హీరో కాన్వాయ్ తో పాటు అనేకమంది బౌన్సర్లు థియేటర్ వద్దకు వచ్చారు. ప్రేక్షకులను బౌన్సర్లు నెట్టివేశారు. ఇక మీదట సినిమాల ప్రీమియర్ షోలకు అనుమతిచ్చే విషయంపై సమీక్ష చేపడతాం. ఎంత బడ్జెట్ పెట్టి సినిమా తీసినా, టికెట్ల రేట్లు పెంచుకోవడంపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటాం. దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిందా? లేక, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిందా? లేకపోతే, డ్రగ్స్ మీద, ఇతర సమస్యల మీద ప్రజలకు సందేశం ఇచ్చే సినిమానా? అనే విషయాలు ఆలోచించి, అది కూడా నామమాత్రంగానే టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తాం. బెనిఫిట్ షోలకు అనుమతించే ప్రశ్నే లేదు. ఇలాంటివన్నీ పుష్ప-2తోనే ఆపేస్తున్నాం. పుష్ప-2 చిత్రం బాగుంటే అందరూ చూడండి... నేను కూడా చూశాను. ఇకపై దేవుళ్ల సినిమాలు, చరిత్రకు సంబంధించిన సినిమాలు, రాజుల సినిమాలు, తెలంగాణ ఉద్యమ సినిమాలు తప్ప ఇతర తెలుగు సినిమాలు చూడదలచుకోలేదు. ఎందుకంటే... మూడున్నర గంటలు ఉండే సినిమా చూసే బదులు చాలా పనులు చేసుకోవచ్చు. ఆ సినిమా చూసిన తర్వాత మన యువకులు కూడా చెడిపోతారు" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.


## పంచాయతీ ఎన్నికల నిబంధనలు యధాతథం!

-మొదటిపేజీ తరువాయి

దీంతో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందు కు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ. చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.

## రాష్ట్రంలో 95 శాతం చిన్న.. సన్నకారు రైతులే: కేటీఆర్



**హైదరాబాద్:** రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.



# షుగర్ పేషెంట్స్ జామ తింటే ఏమౌతుంది?

అలాంటి జామపండులో రెండు రకాలు ఉన్నాయి. తెలుపు, గులాబీ రెండు రకాలు ఉంటాయి. అయితే, డయాబెటిక్ బాధితులు పింక్ జామకాయ తింటే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం. సంపూర్ణ ఆరోగ్యానికి పండ్లు మంచి పోషకాహారం అని మనందరికీ తెలుసు. పండ్లలో ముఖ్యంగా జామకాయ గురించి చెప్పుకోవాలి. జామకాయను పేదవాడి యాపిల్ అని కూడా పిలుస్తారు. జామకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే దీన్ని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. జామకాయ పోషకాల పవర్ హౌస్. అలాంటి జామపండులో రెండు రకాలు ఉన్నాయి. తెలుపు, గులాబీ రెండు రకాలు ఉంటాయి. అయితే, డయాబెటిక్ బాధితులు పింక్ జామకాయ తింటే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం.. పింక్ జామలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇందులో చక్కెర, కార్బ్స్ , విటమిన్ సి తక్కువగా ఉంటాయి. దీనికి గింజలు కూడా తక్కువ. తెల్లజామలో చక్కెర, స్టార్చ్, విటమిన్ సి, విత్తనాలు ఎక్కువగా ఉంటాయి. తెల్ల జామలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. పింక్ జామలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఇంకా ఎక్కువగా ఉంటాయి. గులాబి జాయకాయలో విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పింక్ జామకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. విటమిన్ సి వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి, జలుబు, ఫ్లూ వంటి వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల డయాబెటిస్ ఉన్నవారికి మంచిది. పింక్ జామకాయల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. పింక్ జామకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం, ఇవి క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, మలబద్ధకం తగ్గుతుంది.

# చలికాలంలో కొబ్బరి నీళ్లు తాగితే!



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పుష్కలంగా ఉండే ఎలక్ట్రోలైట్స్, హైడ్రేషన్ గుణాలు శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అయితే కొబ్బరి నీళ్లు చలికాలంలో తాగితే ఆరోగ్య సమస్యలు కలగుతాయని కొందరు భావిస్తుంటారు. ఇందులో ఏమాత్రం నిజం లేదని పలువురు నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో కొబ్బరినీళ్లు తాగితే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం.. చలికాలంలో చాలామంది నీటిని తక్కువగా తాగుతారు. దాంతో డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. కానీ కొబ్బరి నీరు చలికాలంలో కూడా శరీరానికి హైడ్రేషన్ అందించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే చలికాలంలో వచ్చే చర్మ పగుళ్ళు, జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా దూరమవుతాయి. కొబ్బరి నీళ్లతో పలు ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. కొబ్బరి నీరు జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ, కడుపు నొప్పులు, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. చలికాలంలో వచ్చే రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు కూడా కొబ్బరి నీరు తాగడం ద్వారా అదుపులో ఉంటాయి. కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం, ఎంజైమ్‌లు శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి, శరీరాన్ని శుద్ధి చేస్తాయి. చాలా మంది చలికాలంలో చర్మం పొడిబారడం, కష్టపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటారు.కానీ కొబ్బరి నీరు చర్మాన్ని పుష్కలంగా హైడ్రేట్ చేసి, ఈ సమస్య నుండి బయటపడేందుకు సాయపడుతుంది. చలికాలంలో కొబ్బరి నీరు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో తరచుగా వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. పౌష్టికాహార నిపుణులు కూడా చలికాలంలో కొబ్బరి నీరు తాగడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. చలికాలంలో వచ్చే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కూడా కొబ్బరి నీరు ఉపయోగడుతుంది. ముఖ్యంగా ఎసిడిటీతో వచ్చే పొట్ట ఉబ్బరం, కడుపు నొప్పి వటి సమస్యలన్నీ దూరమవుతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం కంటెంట్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగవుతుంది.

# అటిక మామిడి తీగ గురించి తెల్సా!

ప్రకృతి సిద్ధంగా మన పరిసరాల్లో సమృద్ధిగా పెరిగి, లభించే ఔషధ గుణాలు కలిగిన మొక్కలను, వనమూలికలను ఉపయోగించి ప్రమాదకరమైన మొండి వ్యాధులను సైతం మన పూర్వికులు తరిమి కొట్టేవారు. ఇప్పుడు అలంటి ఓ మొక్క గురించి మీకు తెలియజేయబోతున్నాం. మన చుట్టుపక్కల పరిసరాల్లోని పెరిగే మొక్కల్లో ఎన్నో ఔషద గుణాలు దాగి ఉన్నాయి. తరాలు మారిపోవడంతో.. మనకే వాటి గురించి తెలియక పిచ్చి మొక్కలు అనుకుంటూ పీకి పారేస్తున్నాం.



కొన్ని మొక్కలు అయితే లక్షల రూపాయలు ఖర్చుచేసినా నయంకాని వ్యాధులను తరిమికొట్టేస్తాయి. మన పూర్వీకులు.. ఆయుర్వేద పద్ధతుల ఫాలో అయ్యి.. రూపాయి ఖర్చు లేకుండా ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందేవారు. అందుకే అప్పట్లో పెరట్లో ఎన్నో ఔసధ గుణాలను ఉన్న మొక్కల్ని పెంచేవారు. అందులో ఒకటి అటిక మామిడి తీగ. పల్లెల్లో విరివిగా కనిపిస్తుంది.. దీనిని అంటుడు కాయ మొక్క అని కూడా కొన్ని ప్రాంతాల్లో పిలుస్తారు.కిడ్నీ సమస్యలన్నిటికీ ఇది మంచి సొల్యూషన్ అంటుంటారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడినా, ఇతరత్రా వ్యాధులు వచ్చినా, వచ్చే అవకాశాలున్నా దీన్ని వాడితే.. మీ కిడ్నీల సమస్యలన్నీ మటుమాయం అయిపోతాయట. కిడ్నీలు డయాలసిస్ వరకు వచ్చిన వారి ప్రాణాలను సైతం అటిక మామిడి కాపాడిందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అటిక మామిడి తీగను తెంచుకుని ఆకులు, పువ్వులు, రెమ్మలు, వేర్లతో సహా సన్నని ముక్కలుగా చేసుకోవాలి. 200 మి.లీ. నీటిని ఓ గిన్నెలో తీసుకుని సన్నని సెగపై 5-10 నిమిషాలు మరిగించాలి. మరిగే క్రమంలోనే అందులో ఆ ముక్కలను వేయలి. తర్వాత ఆకుల్లోని సారం దిగి రసంగా మారిన తర్వాత వడకట్టి రసం వరకు ఓ గ్లాసులోకి తీసుకోవాలి.రోజూ ఉదయం 50మి.లీ. నీటిని తాగితే సరిపోతుంది. అటిక మామిడి తీగ ఊళ్లలో, చేలల్లో ఎక్కడపడితే అక్కడ పెరుగుతుంది. కిడ్నీ వ్యాధులకు సంబంధించిన ఇంగ్లిష్ మందుల్లో దీనిని ఎక్కువగా వాడతారని తెలిసింది.దీనిని మిగిలిన ఆకు కూరల్లాగానే వండుకుని తినవచ్చుట.కళ్ల నుంచి కాళ్ల వరకు, శిరస్సు నుంచి పాదాల వరకు అన్ని అవయవాలకు చక్కటి పోషకాలు ఇస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. ఇది తాగడం వల్ల వారానికి 3సార్లు చేసే డయాలసిస్ క్రమంగా ఒక్కసారికి వచ్చి తర్వాత అవసరమే ఉండదన్నది ఆయుర్వేద నిపుణులు చెబుతున్న మాట.

# వేడి నీళ్లతో స్నానం చేస్తున్నారా..?



చలికాలంలో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు.. చలి నుంచి ఉపశమనం పొందేందుకు ఇలా చేస్తుంటారు.. అయితే.. వేడి నీటితో స్నానం చేయడం వల్ల ఉల్లాసంగా అనిపిస్తుంది.. శారీరకంగా ఓదార్పునిస్తుంది. ఈ క్రమంలో మీరు, బీపీ లేదా హార్ట్ పేషెంట్ అయితే కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి.. లేకపోతే ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చలి విజృంభిస్తోంది.. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. అయితే, శీతాకాలంలో స్నానం చేయడానికి వేడి నీటిని ఉపయోగించడం చాలా సౌకర్యవంతమైన ఎంపిక.. ఈ అలవాటు శారీరక సౌఖ్యాన్ని అందించడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అయితే, వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల ప్రయోజనాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా హృద్రోగులకు స్నానం చేసే నీటి ఉష్ణోగ్రత సరిగ్గా ఉండటం చాలా ముఖ్యం. అటువంటి పరిస్థితిలో, చలికాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఏ రకమైన నీటితో స్నానం చేయడం ఆరోగ్యానికి ప్రయోజనకరం.. ఎలాంటి తప్పులు చేయకూడదు.. అనే విషయాలను తెలుసుకోవడం చాలామంచిది. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు వేడినీటితో స్నానం చేయడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరిగే అవకాశం ఉందంటున్నారు వైద్య నిపుణులు.. ఇలాంటి పరిస్థితుల్లో వేడి నీటితో స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, దుష్ప్రభావాలు ఏంటో తెలుసుకోండి.. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. వేడి నీటితో స్నానం చేయడం వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఇది శారీరక ఉపశమనాన్ని అందిస్తుంది.

ఇది కాకుండా, ఇది శరీర రక్త ప్రసరణను కూడా పెంచుతుంది. దీని కారణంగా ఆక్సిజన్, పోషకాలు అన్ని శరీర భాగాలకు సరిగ్గా చేరుతాయి.వేడి నీరు చర్మ రంధ్రాలను తెరుస్తుంది.. మురికిని బయటకు తీస్తుంది.. తద్వారా చర్మాన్ని శుభ్రపరుస్తుంది.వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం మొత్తం ఉపశమనం పొందుతుంది.. ఇది దృఢత్వం, నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

వేడి నీరు చర్మం సహజ తేమను తొలగిస్తుంది. దీని వలన చర్మం పొడిబారుతుంది. చికాకు, దురద లేదా పగుళ్లు ఏర్పడవచ్చు.వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి, బీపీ పెరుగుతుంది. ముఖ్యంగా ఇప్పటికే బిపి లేదా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది ప్రాణాంతకం.. కొందరికి బాగా వేడి నీళ్లతో స్నానం చేసిన తర్వాత తల తిరగడం కూడా అనిపించవచ్చు.. ఎందుకంటే శరీరం బలహీనంగా, అలసటగా అనిపిస్తుంది. తలనొప్పి, డీహైడ్రేషన్, వికారం, మూర్ఛపోవడం లాంటి సమస్యలను కూడా ఎదుర్కొవాల్సి ఉంటుంది. శీతాకాలంలో స్నానం చేయడానికి నీటి ఉష్ణోగ్రత చాలా చల్లగా లేదా చాలా వేడిగా ఉండకూడదు. గోరువెచ్చని నీరు ఉత్తమ ఎంపిక.. ఇది సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా చర్మం, బిపిపై మంచి ప్రభావాన్ని చూపుతుంది. మీరు వేడి నీటితో స్నానం చేస్తుంటే, స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్‌ను సరిగ్గా అప్లై చేయడం కూడా ముఖ్యం.. తద్వారా చర్మం తేమగా ఉంటుంది.



# శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి ఆల్కహాల్ సేవిస్తున్నారా?


శీతాకాలంలో చలి నుంచి తప్పించుకోవడానికి చాలా మంది ఆల్కహాల్ సేవిస్తుంటారు. ఇది తాగితే క్షణాల్లోనే శరీరం వెచ్చగా మారి హాయిగా ఉంటుంది. అయితే ఈ అలవాటు మునుముందు ఎలాంటి ప్రమాదాలు తెచ్చిపెడితుందో ఇక్కడ తెలుసుకోండి.. చలికాలం ప్రారంభమైంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. అంతేకాకుండా ఫ్లూతో సహా అనేక వ్యాధులు విజృంభిస్తున్నాయి. సీజనల్‌గా వచ్చే ఫ్లూతోపాటు అనేక వ్యాధులు ప్రబలుతుండడంతో ఆసుపత్రుల్లో రోగుల తాకిడి కూడా పెరుగుతోంది. కాబట్టి ఈ కాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. చలి వాతావరణం అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. కానీ కొందరు ఈ కాలంలో జలుబు, దగ్గు వంటి వాటి నుంచి రక్షించుకోవడానికి ఆల్కహాల్ తీసుకోవడం మొదలుపెడతారు. ఇది ఎంత ప్రమాదకరమో తెలిస్తే జన్మలో ముట్టుకోరని అంటున్నారు వైద్యులు. నిజానికి, ఈ కాలంలో మద్యం తాగడం వల్ల జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చనే అపోహ చాలా మందిలో ఉంటుంది. కానీ శీతాకాలంలో మద్యం సేవించడం వల్ల వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీకావు. సాధారణంగా సాయంత్రం వేళల్లో చలి మొదలవుతుంది. చలి నుంచి ఉపశమనం పొందడానికి చాలా మందికి మద్యం సేవించే అలవాటు ఉంటుంది. అందులోనూ చలి నుంచి తప్పించుకోవడానికి మరికాస్త ఎక్కువగా తాగుతారు. ఈ అలవాటు అనేక సమస్యలను ఆహ్వానిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. తీవ్రమైన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం నీలంగా మారడం, పెదవుల నుండి రక్తం, కఫం సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్ సూచిస్తున్నారు. ఉష్ణోగ్రత తగ్గినప్పుడు వెచ్చగా ఉండటానికి మద్యం తాగడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కాలంలో మద్యం సేవించడం వల్ల మొదట వెచ్చని అనుభూతిని కలిగిస్తుంది. కానీ క్రమంలో ఆల్కహాల్ మీ హృదయ స్పందన రేటు పెంచుతుంది. ఇది అరిథ్మియా ప్రమాదాన్ని పెంచుతుంది. విపరీతమైన చలిలో మద్యం సేవించడానికి బదులు మందపాటి బట్టలు ధరించడం, పోషకాహారం తీసుకోవడం, వీలైనంత వరకు వెచ్చని పానీయాలు తాగడం అలవాటు చేసుకోవాలి.

# చలికాలంలో రాత్రిపూట చెమట పట్టుతుందా..?

చలికాలపు రాత్రులలో, అందరూ మెత్తని బొంత వెచ్చదనాన్ని ఆస్వాదిస్తుంటారు.. కానీ.. కొంతమంది చెమటతో తడిసి ముద్దవుతుంటారు.. వారికి నిద్ర కూడా సరిగా ఉండదు.. వేసవిలో అయితే సాధారణం కానీ.. చలికాలంలో ఇలా పదే పదే జరుగుతుంటే తేలిగ్గా తీసుకోవడం సరికాదంటున్నారు వైద్య నిపుణులు. చలికాలం ప్రారంభమైంది.. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి.. దీంతో అందరూ తీవ్రమైన చలికి వణికిపోతున్నారు.. వాస్తవానికి, చలికాలపు రాత్రులలో అందరూ మెత్తని బొంత, రగ్గులు కప్పుకుని వెచ్చదనాన్ని ఆస్వాదిస్తుంటారు.. అయితే.. కొందరు చెమటతో తడిసి మేల్కొంటారు. ఎంత చల్లగా ఉన్నా రాత్రిపూట చెమట ఎక్కువగా పడుతుంది.. ఇలా పదే పదే జరుగుతుంటే తేలిగ్గా



తీసుకోవడం సరికాదంటున్నారు వైద్య నిపుణులు.. చల్లని వాతావరణంలో రాత్రిపూట చెమటలు పట్టడం అనేది కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలిలో కూడా రాత్రి చెమటలు పట్టడం వెనుక అనేక కారణాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అత్యంత సాధారణ కారణాలు హార్మోన్ల అసమతుల్యత, ఇన్ఫెక్షన్ లేదా చాలా వెచ్చని బట్టలు ధరించడం.. కానీ ఈ సమస్య నిరంతరం కొనసాగితే, ఇది కొన్ని తీవ్రమైన వ్యాధుల లక్షణం కావచ్చు. అవేంటో తెలుసుకోండి. (క్షయవ్యాధి): ప్రారంభ లక్షణాలు రాత్రిపూట చెమటలు పట్టడం. ఈ ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. సమయానికి చికిత్స చేయకపోతే ప్రమాదకరంగా మారుతుంది.హాడ్జికిన్స్ లింఫోమా క్యాన్సర్: అనేది శోషరస కణుపులను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్. దీని లక్షణాలు రాత్రి చెమటలు, బరువు తగ్గడం, జ్వరం లాంటివి కనిపిస్తాయి. హైపర్ థైరాయిడిజం: థైరాయిడ్ గ్రంధి అతిగా పనిచేసినప్పుడు కూడా రాత్రిపూట చెమటలు పట్టవచ్చు. ఈ పరిస్థితి హృదయ స్పందన రేటును పెంచుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సమస్యలను కలిగిస్తుంది. మెనోపాజ్ లేదా హార్మోన్ల మార్పులు: మహిళల్లో రుతువిరతి సమయంలో హార్మోన్ల మార్పులు చలిలో కూడా చెమటలు పట్టేలా చేస్తాయి. గుండె సంబంధిత సమస్యలు: రాత్రిపూట చెమటలు పట్టడం గుండెపోటు వంటి గుండె సమస్యలకు సంకేతం.. ఇలా తరచూ కొనసాగుతుంటే.. దీనిని నిర్లక్ష్యం చేయకూడదు.



# సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్..

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఎన్‌కేఆర్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే ఎన్‌కేఆర్21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందట.



# ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటున్న వెంకటేశ్


'నాలైఫ్‌లోనున్న ఆ ప్రేమ పేజీ తీయనా.. పేజీలో రాసున్న అందాల ఆ పేరు మీనా.. ట్రైనర్‌గా నేనుంటే ట్రైనీగా వచ్చిందా కూనా.. వస్తునే వెలుగేదో నింపింది ఆ కళ్లలోనా.. చిత్రంగా ఆ రూపం.. చూపుల్లో చిక్కిందే.. మత్తిచ్చే ఓ ధూపం.. ఊపిరిలో జల్లిందే..' ఈ సాహిత్యం వింటే ప్రేమించిన అమ్మాయిని గుర్తు చేసుకుంటూ అబ్బాయి పాడే పాట అని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. అయితే.. దర్శకుడు అనిల్ రావిపూడి ఇంకాస్త కొత్తగా ఆలోచించాడు. తన ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటూ భర్త పాడే పాటగా దీన్ని చిత్రీకరించాడు. ఆ భర్త విక్టరీ వెంకటేశ్ కాగా.. భార్య ఐశ్వర్య రాజేష్. ఇక ప్రేయసి ఎవరో తెలిసిందేగా.. మీనాక్షి చౌదరి. రానున్న సంక్రాంతికి సందడి ఏ స్థాయిలో ఉండనుందో ఈ పాటతో చెప్పేశారు 'సంక్రాంతికి వస్తున్నాం' టీమ్. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, తొలిపాటగా విడుదలైన 'గోదారి గట్టు'కు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో గురువారం విడుదలైన ఈ రెండో పాట.. తొలిపాటను మించేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, ప్రణవి ఆచార్యతో కలిసి ఆలపించారు. వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి.

## 2024 ఇయర్‌లోనూ అంతే

# బ్రేక్ కోసం వరుణ్‌తేజ్ వెయిటింగ్!



ముకుంద, కంచె సినిమాలతో టాలీవుడ్‌లో యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వరుణ్ తేజ్ ఆ తర్వాత కెరీర్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినా గద్దలకొండ గణేశ్, ఎఫ్ 2, ఎఫ్ 3 సినిమాలు తప్ప మిగిలిన సినిమాలు దాదాపు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను నిరాశపరిచాయి. 2019లో హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేశ్.. 2022లో ఎఫ్ 3 తర్వాత వరుణ్ తేజ్ ఖాతాలో చెప్పుకునేంత సక్సెస్ సాధించిన సినిమాలేమి లేవు. వరుణ్ తేజ్ 2023లో యాక్షన్ థ్రిల్లర్ గాండీవధారి అర్జున సినిమాతో పలుకరించగా బోల్తా కొట్టింది.దీంతో 2023 ఇయర్ వరుణ్‌తేజ్‌కు ఫ్లాప్‌తోనే ముగిసింది. 2024 కూడా ఇదే సీన్ రిపీటైంది. ఈ ఏడాది ఎయిర్‌ఫోర్స్ డ్రామా నేపథ్యంలో నటించిన ఆపరేషన్ వాలెంటైన్ ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది. ఆ తర్వాత కరుణకుమార్ దర్శకత్వంలో వచ్చిన గ్యాంబ్లింగ్ గ్యాంగ్ స్టర్ డ్రామా మట్కా ఊహించని స్థాయిలో డిజాస్టర్‌గా నిలిచి.. అటు మేకర్స్‌తోపాటు ఇటు అభిమానులు, మూవీ లవర్స్‌కు భారీ నిరాశనే మిగిల్చింది. ఈ లెక్కన 2024 ఇయర్ కూడా వరుణ్‌తేజ్ కెరీర్‌లో ఫ్లాప్ టాక్‌తోనే ముగిసిందని చెప్పాలి. సక్సెస్, ఫెయిల్యూర్‌తో సంబంధం లేకుండా.. ఓ వైపు ప్రయోగాత్మక సినిమాలు చేస్తూనే.. మరోవైపు ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలనే ప్రయత్నంలో ఎప్పుడూ ముందుండే వరుణ్‌తేజ్‌కు 2025 ఇయర్ అయినా కలిసి రావాలని విష్ చేస్తున్నారు మూవీ లవర్స్.



# టార్గెట్ దంగల్, బాహుబలి అంటున్న అల్లు అర్జున్

భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.



# అమరన్‌కు అవార్డుల పంట..

# ఉత్తమ నటుడిగా విజయ్ సేతుపతి

కోలీవుడ్ నుంచి తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్‌డమ్ సంపాదించుకున్న వారిలో లీడింగ్‌లో ఉంటారు విజయ్ సేతుపతి సాయిపల్లవి. సినిమా సినిమాకు తమ పర్‌ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేయడం ఈ స్టార్ యాక్టర్ల స్పెషాలిటీ. తాజాగా ఇద్దరు ఉత్తమ నటులుగా అవార్డులు అందుకుని వార్తల్లో నిలిచారు. 22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ డిసెంబర్ 19న ముగిసింది. ఈవెంట్‌లో వివిధ కేటిగిరీల్లో అవార్డులను ప్రదానం చేశారు. సాయిపల్లవి ఇటీవలే అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ఈ మూవీ ఉత్తమ చిత్రం, ఉత్తమ సినిమాటోగ్రఫీ విభాగాల్లో అవార్డులు అందుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి మహారాజ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు. వీరితోపాటు పలు సినిమాలకు వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి.

**అవార్డ్ విజేతలు..**

**అమరన్ :**

ఉత్తమ నటి : సాయిపల్లవి

ఉత్తమ ఎడిటర్: ఫిలోమిన్ రాజ్

ఉత్తమ సంగీత దర్శకుడు: జీవీ ప్రకాశ్ కుమార్

ఉత్తమ సినిమాటోగ్రఫీ : సీహెచ్ సాయి

**మహారాజ :**

ఉత్తమ నటుడు: విజయ్ సేతుపతి

ఉత్తమ రచయిత: నిథిలన్ స్వామి నాథన్

ఉత్తమ సహాయ నటి: దుషారా విజయన్ (వెట్టైయాన్)

ఉత్తమ దర్శకుడు (స్పెషల్ జ్యూరీ అవార్డ్) : పా రంజిత్ (తంగలాన్)

ఫేవరేట్ యాక్టర్ అవార్డ్ : అరవింద్ స్వామి

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332